

తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు తూము శ్రావణ్‌కుమార్, తదితరులు



మియాపూర్‌లో ముగ్గులతో స్వాగతం పలుకుతున్న మహిళలు , చిన్నారులు



కూకట్‌పల్లి హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న దృశ్యం




కుత్బుల్లాపూర్‌లోని బేతేలు చర్చిలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన పాస్టర్ మార్క్ , రాష్ట్ర ఐఎన్‌టీయూసీ నాయకుడు చింతల నాగరాజు, తదితరులు



కూకట్‌పల్లిలో కేక్‌ను కట్ చేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, అస్‌బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు



తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తదితరులు



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, గజమాలతో సత్కరిస్తున్న స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ పార్టీ మహిళా నేతలు

# న్యూ ఇయర్ జోష్..

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- నృత్యాలు, కేక్ కటింగ్‌లు , ముగ్గులతో స్వాగతం..
- సందడిగా ఆలయాలు..
- ఎమ్మెల్యేలకు శుభాకాంక్షల వెల్లువ..

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 1 : 2025 నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా.. ఉల్లాసంగా సాగాయి. పాత సంవత్సరాన్ని ముగిస్తూ.. కొత్త సం వత్సరాన్ని ఆహ్వానిస్తూ... వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. బాణాసంచాలు పేలుస్తూ, కేక్‌లు కట్ చేస్తూ.. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయాన్నే అభిమాన నాయకులను, స్నేహితులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్‌లకు కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, శిరీషాబాబురావు, సబీహాబేగం, సతీశ్ గౌడ్, ముద్దం నర్సింహయాద వ్, ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, బాబురావులు కలిసి పూలబొకేలు అందించి నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయా డివిజన్‌ల పరిధిలో కార్పొరేటర్లకు బీఆర్‌ఎస్ నేతలు, ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళా, మైనార్టీ సంఘాల నేతలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా కాలనీలు , బస్తీలలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

- కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్‌ఎస్ నేతలు ఆయ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలతో కలిసి కార్పొరేటర్ కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మహిళా సంఘాల నేతలు, కేపీహెచ్‌బీ కాలనీ ఆయా ఫేజ్‌ల వెల్ఫేర్ అ సోసియేషన్ నేతలు, సంఘాల నేతలు ఉన్నారు.
- కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అస్‌బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలతో కలిసి కార్పొరేటర్ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అలాగే ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
- జేఎన్‌టీయూహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. వర్సిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద... కేక్‌ను కట్‌చేసి పం పిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యా లెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ భిక్షపతి, వైస్ ప్రెసిడెంట్ అంబటి తేజ, సందీ ప్, విక్రాం త్, పవన్‌కుమార్, దిలీప్, సుకుమార్‌రెడ్డి, తేజ, శ్రవణ్, శివాజీ, స్వరూప్ ఉన్నారు.
- బాలానగర్ : కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఓల్డ్‌బోయిన్‌పల్లి , ఫతేనగర్, బాలానగర్ కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, పండాల సతీశ్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డిలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.
- మూసాపేట : నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, తుకారం, విష్ణు, వెంకటస్వామి, జైరాజ్, అరుణ్, కృష్ణ ముదిరాజ్, అక్బర్, రాము, అర్జున్, చిరంజీవి, పాండురంగారెడ్డి, సాయికృష్ణ, చందు, మేఘనాథ్ పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో..

మియాపూర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ , హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానందనగర్ , చందానగర్, హఫీజ్‌పేట్, మాదాపూర్ , కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్ ల పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నివాసాల ఎదుట ముగ్గులువేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ..

దుండిగల్ : ఆంగ్లనూతన సంవత్సరం–2025 వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఘనంగా జరిగాయి. ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు ఉదయాన్నే తమ సమీపంలోని ఆలయాలు/ప్రార్థనా మందిరాలను సందర్శించి పూజలు నిర్వహించారు. తమ బంధువులు/ స్నేహితులను కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. నియోజకవర్గం పరిధిలోని వివిధ పార్టీల కార్యకర్తలు తమ అభిమాన నా యకులను కలుసుకుని కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.



బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ









కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు , నర్సింహయాదవ్, సతీశ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, తదితరులు

# నూతన సంవత్సర సంబురాలు..



నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కేపీహెచ్‌బీ కాలనీలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నేతలు




ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ తండ్రి కుర్మయ్యగారి కొండల్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న పలువురు..



జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జేఏసీ చైర్మన్ బొట్ల భిక్షపతి, అంబటి తేజ, సందీప్, విక్రాంత్, దిలీప్, సుకుమార్‌రెడ్డి తదితరులు



మియాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న ఆల్విన్ కాలనీ బీఆర్‌ఎస్ నేత సతీష్‌రావు



కార్పొరేటర్ సబీహాబేగంకు శుభాకాంక్షలు తెలుపుతున్న వివిధ కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు శ్రీనివాస్‌రావు, సంజీవరెడ్డి, తదితరులు


## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాదాపూర్, జనవరి 1: ఫీడర్ మరమ్మతుల కారణంగా అల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ రాకేశ్ గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా పద్మావతినగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని జేకే పాయింట్ హోటల్, రాణా ప్రతాప్ నగర్, ఆర్‌కే సొసైటీ, థామస్ స్కూల్ సమీపంలో, శివ బస్తీ ఏరియా, కేఎస్ నగర్, దుర్గా ఏరియా వంటి ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 3 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు తెలిపారు.

## ఉద్యోగం రావడంలేదని గృహిణి ఆత్మహత్య

శేరిలింగంపల్లి, జనవరి 1: ఉద్యోగం రావడంలేదని ఒత్తిడికి గురైన ఓ గృహిణి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్‌లో నివసించే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి పప్పాల సతీశ్, వనజాల బాలమణి దంపతులు. కాగా బాలమణి.. గత 10 సంవత్సరాలుగా కేంద్రప్రభుత్వ ఉద్యోగం కోసం పరీక్షలు రాస్తుంది. అయినా ఉద్యోగం రాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైంది. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్‌రూంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భర్త సతీశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 14వరకు మహేశ్వరి అండ్ చందేరి ఫెస్టివల్



మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన మహేశ్వరి అండ్ చందేరి ఫెస్టివల్‌ను బుధవారం ఆర్ట్ గ్యాలరీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రారంభించి, ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన వస్త్రాలను పరిశీలించారు. ఈ ఫెస్టివల్ జనవరి 14 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. – కొండాపూర్, జనవరి 1

# రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి..

**రహదారుల నిబంధనలు పాటించి.. బంగారు భవిష్యత్‌ను కాపాడుకోవాలి : కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు**



కేపీహెచ్‌బీకాలనీలో రోడ్డు నిబంధనలపై అవగాహనలో వాటర్‌ట్యాంకర్ డ్రైవర్లు, ఓనర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంవీఐ శ్రీనుబాబు



వాహనదారులకు రాహదారి నిబంధనలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎంవీఐ శ్రీనుబాబు, సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 1 : రాహదారి నిబంధనలు పాటించి...బంగారు భవిష్యత్‌ను కాపాడుకోవాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు కోరారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కేపీహెచ్‌బీ కాలనీలో వాటర్‌ట్యాంకర్ల డ్రైవర్లు, ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించి.. వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జేఎన్‌టీయూహెచ్ చౌరస్తాలో వాహనదారులకు రోడ్డు నిబంధనల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డుపై వాహనాలతో ప్రయాణాలు చేస్తున్నప్పుడు రోడ్డు నిబంధనలపై కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్లపై వాహనాలను తనిఖీ చేసే అధికారులకు సహకరించాలని, రోడ్డుపై ఇతరులతో దురుసుగా ప్రవర్తించవద్దన్నారు. రోడ్డు దాటుతున్న వృద్ధులకు సహాయం చేయాలని, సురక్షితమైన పార్కింగ్ పద్ధతులను పాటించాలని, జీబ్రా లైన్‌లపై రోడ్డును దాటడానికి పిల్లలకు సహాయం చేయాలన్నారు. అత్యవసర వాహనాలకు దారి ఇవ్వాలని, రోడ్డుపై ఎవరైన ప్రమాదానికి గురైతే... బాధితులకు సహాయం చేయాలని కోరారు. ముఖ్యంగా కాలనీలు, బస్తీలలో వాటర్ ట్యాంకర్లు, ఇతర పెద్ద వాహనాలను నడుపుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. అతివేగంతో వాహనాలను నడపడం సరికాదని, నిధానంగా వాహనాలను నడపాలన్నారు. ప్రాణాల కన్నా మిన్నా... ఏది కాదని డ్రైవర్లు గుర్తించుకోవాలన్నారు.

రోడ్డుపై ప్రయాణాలు సాగిస్తున్న వాహనదారులు నిబంధనలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు హెల్మెట్, కారులో వెళ్తున్నప్పుడు సీటుబెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి... సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనా లను నడుపవద్దన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వడం సరికాదన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. అలాగే బాటసారులు ఎక్కడ పడితే అక్కడ రోడ్డును దాటడం సరికాదని, జీబ్రా క్రాసింగ్‌లవద్దే రోడ్డును దాటాలన్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే..భారీ జరిమానాతో పాటుగా... జైలుశిక్ష కూడా అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి...రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు శ్యాం, సిబ్బంది ఉన్నారు.

## సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

దుండిగల్, జనవరి 1 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ బస్టాండ్ నుం చి చిన్నచెరువు కట్ట మీదుగా గౌడవెల్లి రైల్వేట్రాక్ వరకు రూ.5.5 కోట్ల హెచ్‌ఎండీఏ ని ధులతో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను హెచ్‌ఎండీఏ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు హెచ్‌ఎండీఏ డిప్యూటీ ఈఈ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. పనులను పరిశీలించిన వారిలో దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ అమరం గోపాల్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు కావలి గణేశ్, మాజీ ఎంపీటీసీ బండారీ మహేశ్, అమరం ముత్యంరెడ్డి, జక్కుల మల్లేశ్, దొంతి మహేశ్‌ముదిరాజ్, బండారి బీరప్ప, యశ్వంత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు, నేతలు



## సందడిగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కొమిరిశెట్టి ఫౌండేషన్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ కాలనీలో నిర్వహించారు. తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి తెలిసేలా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేశారు. పోటీల్లో ఉత్తమంగా నిలిచిన ముగ్గులను ఎంపిక చేసి, బహుమతులను అందజేసినట్లు తెలిపారు. – కొండాపూర్, జనవరి 1

## 58 డీడీ కేసులు

కుత్బుల్లాపూర్, జనవరి 1 : అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31 రాత్రి ఏర్పాటు చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 58 మంది పట్టుబడినట్లు అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. దూలపల్లి చౌరస్తా, బొల్లారం ఐస్‌ఫ్యాక్టరీ, సుచిత్ర లయోల కళాశాల సమీపంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 58 మంది మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.


**IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**
**CCCA NO: 165 OF 2016**

**Between:**
B.Balaraju, S/o. Late Sri B.Komaraiah, Hindu, Aged about 58 years, Occ: Retd. B.H.E.L. Employee, R/o. H.No. 8-3-167/A/1, Vikaspuri (Vikasnagar), Yousufguda (Erragadda Extn.), Hyderabad.
...APPELLANT / PLAINTIFF

**AND**

1. Vikasapuri Cultural & Welfare Society, with its Office premises at Community Centre, Vikaspuri Park, Yousufguda (Erragadda Extn.), Hyderabad, Rep. by its President Mr. P.R.R. Roy.
2. Mr. P.R.R. Roy, S/o. Not known to the Plaintiff, Hindu, Aged about 60 years, Occ: President, Vikaspuri Cultural & Welfare Society, Occ: Retd. Employee, R/o. H.No. 8-3-167/A/37, Vikaspuri (Vikasnagar), Yousufguda (Erragadda Extn.), Hyderabad.
3. Sri T.V.V. Satyanarayana, S/o. Not known to the Plaintiff, Hindu, Aged about 60 years, Secretary, Vikaspuri Cultural & Welfare Society, Occ: Retd. Employee, R/o. H.No. 8-3-167/A/52, Vikaspuri (Vikasnagar), Yousufguda (Erragadda Extn.), Hyderabad.
4. M/s. B.H.E.L.(R&D) Employees Co-Op. Housing Society Ltd., (Regd. No. TAB/122) with its Regd. Office at 50, Sabastian Road, Secunderabad-500 003, presently located at B.H.E.L. (R&D) site, Vikasnagar, Hyderabad, Rep. by its President.

...RESPONDENTS / DEFENDANTS

To
M/s. B.H.E.L. (R&D) Employees Co-Op. Housing Society Ltd., (Regd. No. TAB/122), with its Regd. Office at 50, Sabastian Road, Secunderabad-500 003, presently located at B.H.E.L. (R&D) site, Vikasnagar, Hyderabad, Rep. by its President.
**(Respondent No. 4)**

Take Notice that, aggrieved by the Judgment and Decree Dated 30-03- 2016 passed in O.S.NO. 1821 OF 2007 before the Additional Judge-Cum-VI Senior Civil Judge, City Small Causes Courts at Hyderabad, my Client Sri B.Balaraju, S/o. Late Sri B.Komaraiah, preferred the above Appeal, which is adjourned by the Hon'ble High Court for the state of Telangana to 21-01-2025 for your appearance represented by your President. Please make it convenient either to appear in person or through your authorized representative/ Attorney, failing which necessary orders will be passed by the Hon'ble Court.

**Sd/- Y. ASHOK RAJ, Advocate**
5-9-22/44, F-3, Adarsh Nagar,
Hyderabad-500 063,
**Mobile No: 9849021906.**